R. No. M. 3162 Estd. 1930
LICENCE NO. 4.

# జమీన్ రైతు

THE ZAMIN RYOT
THE ANDHRA NATIONAL KISAN WEEKLY, NELLORE. (S. I.)
సంపాదకుడు : నెల్లూరు వెంకట్రామానాయుడు.

సంపుటం 19 | శుక్రవారం — 16-4-48 — నెల్లూరు | వెల
సంచిక 16 | | 0-2-0

## నైజాం సరిహద్దుప్రజలకు ఆయుధాలు యివ్వడం అవసరం

"నైజాం సరిహద్దుప్రాంతాల్లో గట్టి కావలాపెట్టవలెను. అవసరమైనపుడు తమ్ము తాము రక్షించుకొనుటకు ఆయుధాలు యివ్వడం ఎంతోఅవసరం. హైదరాబాదు లోని రజాకార్ల రాక్షసత్వం మితిమీరినందున భయభ్రాంతులై ప్రజలు ఇండియా యూనియన్ ప్రదేశానికి పరుగెత్తుతున్నారు."

— పత్రికాశంపంతులు.

# ★నవ ఒరిస్సా నిర్మాణానికి పండిట్ నెహ్రూ శంకుస్థాపన★



ఒరిస్సా రైతులకు ఏప్రెల్ 12 ఒక శుభదినం. 60 వేల చదరపుమైళ్ల విస్తీర్ణం, కావలసినంత ఖనిజ సంపద, భారతదేశంలో పేరెన్నికగన్న పెద్దనదులుగల్గి, వాటిని వుపయోగపెట్టుకొను దిక్కులేక వరదలవల్ల, యితరత్రా జిమదేవరకు విచారిస్తూ హౌతున్న ఒరిస్సారాష్ట్రాన్ని శాశ్వతంగా కరువుబారి నుండి తప్పించి సస్యశ్యామలంగా ఒనర్చుటకు భారతప్రధాని పండిట్ నెహ్రూ శంకుస్థాపనచేశారు.

ఒరిస్సాలో ప్రవహించే వైతరణి బ్రహ్మణి మహానదుల్లో, ప్రముఖమైనది మహానది. మహానది ప్రవాహాన్ని అదుపులోపెట్టడానికిలేక పంట భూములకు పారుదల వసతిలేకపోగా, ప్రతిసంవత్సరం వరదలవల్ల కొన్నిగ్రామాలను గ్రామాలను కొన్ని వందలమంది ప్రజలను ఆహుతి తీసుకొంటుంది యీ మహానది. మెహరాబ్ ఆన్నట్లు యిలా సస్యశ్యామలంచేసే వైపరీత్యంచేస్తూ దేశాన్ని నాశనం చేస్తున్న మహానదికి జవహర్లాల్ నెహ్రూ 12 తేదీ మొదటచెవు విగించారు. దీనివలన యీనది కామధేనువుగామారి రాష్ట్రానికి, దేశానికి ఎన్నో సంపదల నివ్వగలదని దీనివలన శుభాశీతలు చల్లారు.

ఈ మహానదికి, ప్రాచ్యం దత్తగమనంలో ఆది పట్టణమైన హీరాకుడ్ ప్రదేశంలో డామ్ నిర్మించుటకు ప్రభుత్వం నిశ్చయించింది. ఇది భారతప్రభుత్వం అధ్వర్యంక్రింద జరగబోయే మొట్టమొదటి ప్రాజెక్టు నిర్మాణకృషి.

హీరాకుడ్ డామ్ 150 అడుగుల ఎత్తు, 3 మైళ్ల పొడవుగల్గివుంటుంది. దీనినుండి ఆరు పంటకాలువలు తీయబడుతవి. దీనివల్ల 50 లక్షలకిలో వాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తిఅవుతుంది 350 మైళ్ల నావికా యానానికి మార్గం యేర్పడుతుంది. 13 లక్షల ఎకరాలు సాగవుతవి. అంటే మన రాష్ట్రంలోని సంగమేశ్వరముకంటే చిన్నదన్నమాట. దీని నిర్మాణ ఖర్చు దాదాపు 48 కోట్ల రూపాయ లవుతవి.

దీనివల్ల ఉత్పత్తయ్యే విద్యుచ్ఛక్తిని 350 వేల కిలో వాట్లను పెంచుకుంటే పారిశ్రామికంగా, వ్యవసాయకంగా సాంబల్పూర్ జిల్లా ఎంతో అభివృద్ధిచెందవచ్చు. దీనివల్ల అల్యూమినియమ్, ఉక్కు,

> ★ ఆసేతు హిమాచల పర్యంతం ★
>
> ★ మనదేశంలో ప్రాజెక్టుల నిర్మాణం
>
> ★ చరిత్ర ప్రసిద్ధమైన భువనేశ్వరం
>
> ★ నైజాం రాయబారాలు సఫలమౌతవా?
>
> ★ 'మన పెద్దరైతు, సర్దార్ అస్వస్థత.



యింతకుముందే లండనులోని శతి బ్రౌన్ స్టూడియోస్‌లో బ్రౌనే మొదలు పెట్టబడి పూర్తికావస్తున్న గాంధీజీ శిలాప్రతిమ, వారి మరణానంతరం మొట్ట మొదటిదిగా తలప బడుతున్నది. ఇది ఎక్కడ వుండాలనేది యింకానిర్ణయం కాలేదు. శిల్పి బ్రౌన్ గాంధీజీ ప్రతిమను పూర్తి చేయడం యిచ్చటచూడనగును.

కాగితం, సిమెంటు, వస్త్రమిల్లులు పెపొంది పారిశ్రామికంగా ఎంతో ముందంజవేయుటకు అవకాశమున్నది.

హీరాకుడ్ డామ్ ఆలోచన 1945 సంవత్సరంలో కలిగింది. ప్రాజెక్టు బీహార్, ఒరిస్సా కొన్ని సంస్థానాలకు చెందినందువలనే 1946 లో వీటికి అగ్రిమెంటు కుదిరింది. పరిశోధనలు 1946 లోనే ప్రారంభింపబడ్డాయి. 1947 లో ప్రాజెక్టు రిపోర్టు ప్రకటింపబడింది. 1948 లో స్వతంత్ర భారత ప్రధానిచే ప్రారంభోత్సవం చెయ్యబడింది. 1950 సంవత్సరానికి అంటే అయిదు సంవత్సరాలలో పని పూర్తిఅవుతుంది.


దీన్నిబట్టి చూస్తే భారతదేశములో నిర్మించబడు తున్న ప్రాజెక్టులన్నిటిలో హీరాకుడ్‌ఏనే యుక్తా సాగినట్లు కనబడుతున్నది. మనదేశంలో ప్రయత్నంలోవుంది. పూర్తయినవి, పూర్తికావలసిన పాజెక్టుల నిర్మాణకృషి పరిశీలించండి. సింధునదీతీరంలో నిర్మించిన సుక్కూర్ బేరేజ్ ఆలోచన 1890 లో కలిగింది. నిర్మాణం 1922 లో ప్రారంభించబడింది. 1931 లో పూర్తయింది. అంటే యీబేరేజ్ పూర్తికావడానికి 41 సంవత్సరాల పట్టిందన్నమాట. ఇదేవిధంగా పంజాబ్ లోని భక్రాడామ్ ప్రయత్నం 1910 లో జరిగింది, పరిశోధన 1912 ప్రారంభమైంది. నిర్మాణం యీ సంవత్సరంలో మొదలుపెట్టి 1955 పూర్తిచేస్తారట. అంటే 45 సంవత్సరాలకాలం తీసుకుంది యీప్రాజెక్టు. యిదేవిధంగా మైసూర్‌రాష్ట్రంలోని కావేరీకృష్ణరాజసాగర్ ప్రాజెక్టు 1857 లో ఆలోచనకలిగి, 13 ప్లానులువేసి, ఎట్టకేలకు ఆలోచన 1920 లో ప్రారంభమై 1929 నపూర్తిచేయబడింది. మనరాష్ట్రం లోని మెట్టూరుడామ్ 1801 లో ప్రారంభమై, 1910 వివరంగా ప్లాన్ తయారుచేసి 1925 నప్రారంభించి 1931 లో పూర్తిచేశారు.

తుంగభద్ర ప్రాజెక్టు ప్రసక్తి 1902 లో కలిగింది. ఏ. 1945లో ప్రారంభించారు 1954 పూర్తవుతుందట అంటే ఏప్రాజెక్టుకూడా ఆలోచన్నత ర్వాత 30 సంవత్సరాలకు తక్కువగా పనిపూర్తిగాలేదు. ఆరాధారాల విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వుండటంవల్లే ప్రజల ముందుకాలాన్ని తప్పలేదు. అందువల్లనే యిప్రాబుత్వాలు వాటి ప్రథమకర్తవ్యంగా యీప్రాజెక్టుల నిర్మాణానికి పూనుకున్నవి. ఆలోచనలోవుండే ప్రాజెక్టులన్నీ పూర్తయితే మనందరికన్నానికి వస్త్రానికీ లోటుండదు. ఒకరికి పెట్టగలిగే స్థితికవస్తాము.

• • •

1936 యిండియా చట్టప్రకారం ఏర్పడ్డరాష్ట్రం ఒరిస్సా. మద్రాసురాష్ట్ర జిల్లాల్లోని ఒకజిల్లాను, బీహార్ ప్రాంతాన్ని కలిపి ఒక ప్రత్యేకరాష్ట్రంగా ఏర్పరచారు. రాజధాని కటక్, మహానది,బ్రాహ్మణి నదుల సంగమ ప్రదేశంలోవుంది. నగర విస్తరణకు వీలులేకుండా యిరుప్రక్కల నదులు అల్లుకొని వున్నాయి. దానిలో వ్యాపారాయకంగా, పారిశ్రామికంగా పురోభివృద్ధిపొందలేదు రాష్ట్రముఖ్య పట్టణం పురోభివృద్ధి చెందకపోతే బాగుండదు. అందువలన చరిత్ర ప్రసిద్ధమైన భువనేశ్వరం రాజధాని నగరంగా, నవీన పద్ధతులప్రకారం నిర్మించబోతున్నారు. దానికి మొన్న 13 తేదీ నవభారతప్రధాని నెహ్రూ శంఖుస్థాపనచేశారు.

ఈ భువనేశ్వరం రెండువేల సంవత్సరాల క్రితం రాజధాని నగరంగా పేరుపొందింది. దిగ్విజయయాత్రలు సాగిస్తూ, రాజ్యాలను రక్తప్రవాహంలో తడుపుతుండిన మౌర్య సామ్రాజ్య అశోకునికి జ్ఞానోదయంగలిగి. యుద్ధవిరమణ చేసి, అహింసా ప్రచారాన్ని ప్రారంభించిన ప్రఖ్యాతినగరం యీ భువనేశ్వరం.



పాడిపంటల వస్తుపత్తికి, పారిశ్రామికాభివృద్ధికి ముఖ్యాధారమైన విద్యుచ్ఛక్తి ఉత్పత్తిచేసే హీరాకుడ్

కొంప 12 పేజీలో—

# చిత్తూరుజిల్లాలో బెల్లంధరలు పడిపోవడంతో కోట్లరూపాయల నష్టం

## రైతులు నిలువునా ఎండిపోతున్నారు, అతడికొంప కూలిపోయింది

దేశం ఒకవైపు తిండికి బట్టకు మొరోగిమంటున్నది. ప్రభుత్వం ఒకవైపు అధికాహారోత్పత్తి మంత్రాన్ని అహర్నిశలు జపిస్తోంది.... రైతులంతా తమ రక్తాన్ని చిందించి, ఎముకల్ని పొడిచేసి పండిస్తున్నారు. ఫలితంగా యెండిపోతున్నారు. పంటలకు తగ్గ ధరలు లేకపోవడం అటుంచి ఉన్న ధరంకైనా అమ్ముకొనే అదృష్టంలేదు.

చిత్తూరుజిల్లా బెల్లం పంటలో ప్రఖ్యాతిచెందింది. పండించిన బెల్లం ఊరూరు పాడైపోతోంది. అడిగే దారిలేదు కొనేవర్తకుడు లేడు.

ఈ పరిస్థితులకు వెనుక పెద్ద కుంభకోణం దాగివుంది. ఈరైతులిలా నష్టపడ్డానికి కారణం ఈనాడున్న మదరాసు ప్రభుత్వం.

(1) స్వేచ్ఛగా గిట్టుబాటు ధరలకు అమ్ముతున్న రైతుల నెత్తిపై కంట్రోళ్ళు అనే వజ్రపు పెద్ద బండల్ని తెచ్చిపెట్టింది. అందువల్ల బెల్లంధరలు పడిపోయి ఆర్థికంగా రైతు లేవలేక పడిపోయారు.

(2) చిత్తూరుజిల్లానుంచి ఏ క్రియతరప్రదేశాలకు పర్మిట్లులేనిదే బెల్లం యెగుమతిచేయరాదు. ఆపర్మిట్లు మూడెకరాలకు పైబడ్డ రైతులకే యివ్వబడును. వాస్తవానికి చిత్తూరుజిల్లాలో నూటికి 80 మంది రైతులు ఒకఎకరా రెండెకరాలు అంతకంటే తక్కువే సైరు చేస్తారు. వీళ్లంతా పండించిన బెల్లాన్ని అమ్ముకోరాదు అంటే వాళ్ల పైరైనంతవరకు సాధ్యమైనంతవరకు ఆబెల్లాన్ని తినివేయాలి. పానకంచేసుకొని త్రాగాలి. లేకుంటే వర్షంతోకుళ్లిపోయిన బెల్లంతో పాటు కుళ్లిపోవాలి. కష్టంతెలిసినవారైతే అద్రవాన్ని మరలా పొలాలకు ఎరువుగావేయాలి. ఇంతా జరిగింది.

తిన్నారు. అందరికి కలిపిత్రాగారు. మిగిలింది పశువులకు పెట్టారు. ద్రావమంతా కొంపలుపిండాక అందులో పుట్టిన క్రొత్తరోగాలకు స్వాగతమిచ్చారు-

ఆలోచించితే ప్రభుత్వంలో ఎంతకుతంత్రం! ఎంత దాకచక్యం! పరిపాలనాదక్షత ఉన్నదో అర్థంలేదాగా అర్థం గోచరిస్తుంది.

ఇందుకుపరాం చిత్తూరుజిల్లా కిసాన్‌కాంగ్రెస్, రాష్ట్ర రైతుకాంగ్రెస్, రాష్ట్రకాంగ్రెస్ హెచ్చరించారు. ప్రభుత్వమనే మత్తేభం తన కళ్లను కొద్దిగా తెరచింది.

అందువల్ల రైతులు పర్మిట్లు పుచ్చుకోడానికి అర్హులన్నారు. కంట్రోళ్ళు లేవు అంతే.

ఎక్కడచూచినా పర్మిట్లగోల! ఫలంగా ఈజిల్లాలో పర్మిట్లిచ్చే అధికారులు. అపీసుల్లోని గుమాస్తాలు లంచాలకు దిక్కుదిక్కుగా దేశాన్ని పర్యటించారు-

పర్మిట్లిచ్చినగాని బెల్లం యెగుమతికి వాగన్లు దొరకలేదు. దీనికోసం ప్రయత్నాలు చేశాక, వాగన్లు దొరికినవారితో బంగారు, సైజాం పాలితాలకు ఎంపారు.

అంతే అధరం పడిపోయిన్నై. ఇప్పుడందరూ ఆకాశంకేసి చూస్తున్నారు. మనదేశంలో బెల్లమంతా అమ్మకాకుండా మురుగుతుంటే జావా చక్కెరను ఆవగూడుకుంటూ శ్రీమాన్ అనంతశయనం అయ్యంగార్ కేంద్ర అసెంబ్లీలో హుంకరిస్తున్నారు.

సెహబాస్.... శ్రీమాన్.... అయ్యంగారూ మీరూ చిత్తూరుజిల్లా వాస్తవ్యులు. రైతుంపాలిట కామధేనువులు.

మీరింతకుండే చిత్తూరుజిల్లా రైతుల్నంతా ఒక్క రోటపెట్టి అమాంతంగా ఆ పరిలో కాపేసి పంపించేయ్యాల్లు చేయలేకపోయారా?

ఎందుకంటి మహాపురుషులు మిమ్మల్నిలా తరువుకు కాయిస్తాము. మీరింకా మా బెల్లాన్ని వరైనదరలకు పరాయిలో అమ్మిస్తారని కొండంత ఆశతో కాచుకున్నాము. అయితే మాపాలిటి...........

ఇక్కడ మాకు మదరాసు ప్రభుత్వం ఒక మర్మమగావుంది. చిత్తూరుజిల్లారైతులేది కోరితే అందుకు వ్యతిరేకంగాచేయడం ఆచారమైంది..

మరి అసెంబ్లీలో మా ప్రతినిధులున్నారు- శ్రీ రాజాచారిగారు ఈ పీర్లపండుగతో మాకేంపని అనుకొని పూరకుంటారు. ఇంక మిగిలినవాళ్లంతా ఎవరికివారే యమునాతీరే....వాళ్లప్రజలు చచ్చినా బ్రతికినా అందుతో అనవసరం. అది పరమసత్యం. వాళ్ల దినచర్యే నిరూపించింది.

ఇక ఈజిల్లా రైతేంకావాలి? పండించిన బెల్లాన్ని ఇంట్లోపెట్టుకొని, కరగినద్రావాలకు. కాల్చుకొట్టి, కడుపుపై తేమగుడ్డవేసుకొని, అప్పులోరికి ఆస్తి తగలెట్టి అందరూ ఈ సంవత్సరం వలసపెళ్లడం తథ్యం.

ఇది అతిశయోక్తి కాదు, అక్షరాలా నిజం.

ఇది ఎవో ఊహనుకుపోయివ్రాసిన వ్యాసంకాదు- చుట్టూకనబడే రైతుయువకుల విషాదమువాలనుండి వెలువడ్డ ఆర్తనాదం.

ఇది ప్రభుత్వానికి మనవిగాదు, ప్రజలకు వినిపించడంగాదు. ప్రభుత్వానికో హెచ్చరిక. ప్రజలకంతా ఒక ప్రశ్న-

చిత్తూరుజిల్లారైతు నిలువునా ఎండిపోతున్నాడు- అతడికొంప కూలిపోయింది.

—కె. సభా.

(1 వ పేజీకొరవ)

ప్రాజెక్టుకు అంకురార్పణ, నూతనరాజధానికి శంకుస్థాపన ఒవత్సరొన్నర ఒకిప్పు అనతికాలంలో అభివృద్ధి చెందుతుందని ఆశిద్దాం.

• • •

ఈమధ్య తిరుగా ప్రారంభమైన నైజాం-భారత రాయబారాలు విఫలమయ్యాయి. తిరుగా ప్రారంభిస్తారని వార్త. యిన్నిసార్లు రాయబారాలు జరిగి విఫలమైన తర్వాత యీదపామాత్రం సఫలమౌతయ్యని మనమెట్లాశించగలం?

రాయబారాలు సఫలం కావాలంటే భారతయూనియన్ సూచించినట్లు సంస్థానంలో రెండు ముఖ్య విమ్మార్పులు జరగాలి.

ఒకటి: ఫాసిస్టుసంస్థయిన యిత్తేహదుల్ ముసల్మీన్‌ను నిషేధించడం. నైజాం హిట్లర్ రజ్వీదాక్య తారహిత యుద్ధవివాదాలనుండి ప్రోత్సహించడం. రెండు - సంస్థానంలో ప్రజాప్రతినిధులతో ప్రభుత్వాన్ని స్థాపించడం. ఇవిరెండు ఈసారి సమావేశంలో తేలకపోతే భారతప్రభుత్వం యిక ఏమాత్రం ఆలసించక సంస్థానాన్ని భారతయూనియన్‌లో కలుపుకొని సంస్థానప్రజలను రజాకార్ల యమయాతనలనుండి రక్షించడం యూనియన్ ప్రధమ కర్తవ్యమై వున్నది

• • •


30 కోట్ల భారతీయుల రతజాబాధ్యతను, 600 సంస్థానాల భవితవ్య నిర్ణాయకుడుగావున్న "మన పెద్దరైతు" సర్దార్ పటేల్ అస్వస్థతో వున్నారు. నైజాంకు పైచెప్పిన రెండుషరతులు పెట్టిందివీరే. యిప్పుడే కోలుకొంటున్నట్లు వార్త. త్వరలో వీరు కోలుకొని నైజాం సమస్యను తేర్చి ప్రజామన్ననను పొందెదరని ఆశించుదాం.

విప్లవజ్వాల ★
వెల రు 1-0-0
జాహో ఢిల్లీ (నాటకం) రు 1-8-0 లు
నేటికాంగ్రెస్ (పద్యాలు) 0-8-0
వలయుచో:—సాహిత్యనిలయం
పొగతోట – నెల్లూరు

హిందుస్థాన్
ఐడియల్ ఇన్సూరెన్సుకంపెనీ లిమిటెడ్.
మచిలీపట్టణము

| | | |
|---|---|---|
| అనుమతి పొందిన మూలధనం | — | రు 10,00,000 లు |
| జారీచేయబడిన మూలధనం | — | 5,00,000 |
| చెల్లింపబడిన మూలధనం | — | 4,45,000 |
| భీమా నిధి | — | 9,95,000 |
| ఆస్తులు | — | 15,00,000 |
| దామాషాఖర్చులు | — | 10½% |

ఏజంట్లులేని అన్ని ప్రదేశములలోను ఏజంట్లు, స్పెషల్ఏజంట్లుకావలెను-
— వివరములకు వెంటనే —
మచిలీపట్టణములోని ప్రధానకార్యాలయమునకు వ్రాయుడు




Printer, Publisher & Managing Editor N. V. Rama Naidu, Zam... ) Thipparajuvari St, Nellore.